బాలలు.. మెరికలు

- బాల్‌భవన్‌లో వివిధ అంశాలలో విద్యార్థులకు ఉచితంగా శిక్షణ కార్యక్రమాలు
- ఉత్సాహంగా నేర్చుకుంటున్న బాలలు



మెహెందీ పెట్టడం నేర్చుకుంటున్న బాలలు



కర్రసాము నేర్చుకుంటున్న బాలలు

నిజామాబాద్ సిటీ: విద్యార్థులను చదువుకే పరిమితం చేయకుండా వేసవిలో వారికి వివిధ అంశాలలో బాల భవన్‌లో ఇస్తున్న శిక్షణతో రాటుదేలుతున్నారు. వేసవిలో ఏం చేయాలి సమయమంతా వృథాయేనా అంటూ మదనపడిన బాలలకు బాల్‌భవన్‌లో వేసవి శిక్షణ శిబిరం చాలా ఉపయోగపడుతోంది. బాలభవన్‌లో గత నెల 17 నుంచి జూన్ 10 వరకు శిక్షణ శిబిరం కొనసాగుతోంది. సుమారు 30 అంశాలలో నిపుణులు బాలలకు శిక్షణ ఇస్తున్నారు. ఐదేళ్ల నుంచి 16 ఏళ్ల లోపు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా బీసీ, ఓసీలకు రూ.250 ఫీజు వసూలు చేసి మెలకువలు నేర్పిస్తున్నారు. ఆపద వస్తే మొదలుకుని, జీవితంలో ఎదగటానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుంది. బాల్‌భవన్‌లో పొందుతున్న శిక్షణ గురించి బాలల మాటల్లోనే.



కుట్లు అల్లికలు నేర్చుకుంటూ..



డ్రాయింగ్ వేస్తూ..

మెహందీ పెట్టడమంటే ఇష్టం..



చిన్నప్పటి నుంచి మోహందీ పెట్టడం అంటే ఎంతో ఇష్టం. ఇంటి వద్ద నేర్చుకున్నాను కానీ ఫర్‌ఫెక్టుగా రాలేదు. ఇక్కడ బాగా నేర్పుతారని వచ్చాను. ఇప్పటివరకు అయిదు రకాల డిజైన్లు నేర్చుకున్నాను. నేను నేర్చుకుంటున్న ఈ శిక్షణ భవిష్యత్తులో నాకు ఎంతో ఉపయోగపడనుంది.
మహేశ్వరి, సీతారాంనగర్ కాలనీ

కర్రసాము నేర్చుకుంటున్నా



జీవితంలో ఏదైనా ఆపద వస్తే రక్షించుకునేందుకు కర్రసాము నేర్చుకుంటు న్నా. కర్రసాము అంటే త నకు ఎంతో ఇష్టం. బాల్‌భవన్‌లో 20 రోజులుగా కర్రసాములో శిక్షణ పొందుతున్నాను. మాస్టర్ కర్రసాము శిక్షణ గురించి చక్కగా నేర్పుతున్నారు. ప్రతి మహిళ తనను తాను రక్షించుకునేందుకు ఏదైనా శిక్షణ తప్పక నేర్చుకోవాలి. – అక్షయ, సూర్యనగర్

కుట్టు అల్లికలు నేర్చుకున్నా..



ఫస్టు టైం నేర్చుకుంటున్నా. కుట్లు అల్లికలతో పర్సుల తయారీ నేర్చుకున్నా. మా టీచర్ నేర్పుతుంటే ఎంతో ఇంట్రస్టుగా పెరుగుతోంది. ప్రతి సంవత్సరం వేసవిలో ఇక్కడకు వచ్చి మిగతా కుట్లు, అల్లికలో శిక్షణ పొందుతాను. పర్సుల తయారీ పూర్తిగా వచ్చింది.
– తన్వీ, ప్రెసిడెన్సీ స్కూల్

డ్రాయింగ్ ఇష్టం..



తనకు చిత్రకారులంటే ఎంతో ఇష్టం. ఈ ఇష్టంతోనే డ్రాయింగ్ నేర్చుకుంటున్నాను. బాల్‌భవన్‌లో డ్రాయింగ్ ఎలా మొదలుపెట్టాలి. ఏ బొమ్మ ఎలా వేయాలి. ఏ రంగులు వేయాలో బాగా నేర్పుతున్నారు.
– మణిదీప్, సుభాష్‌నగర్

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

- మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్
- రాంపూర్‌లో క్రికెట్ టోర్నీ ప్రారంభం



బ్యాటింగ్ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్

డిచ్‌పల్లి: క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని మాజీ ఎమ్మెల్సీ వి.గంగాధర్‌గౌడ్ అన్నారు. ప్రతి క్రీడలో గెలుపు ఓటములు సహజమని, ఓడిన వారు నిరుత్సాహ పడకుండా క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగి గెలవడానికి ప్రయత్నించాలని ఆయన సూచించారు. డిచ్‌పల్లి మండలం రాంపూర్ శివారులో నిర్వహించిన 'ఓపెన్ టు ఆల్ కార్క్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్'ను ఆయన ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. నిర్వాహకులు సందీప్‌ను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి, నాయకులు రఘునాథన్, పోతర్ల రవి పాల్గొన్నారు.

కేంద్ర పథకాలు ప్రతి ఇంటికి చేరేలా చూడాలి



మాట్లాడుతున్న బీజేపీ నేత లక్ష్మీనారాయణ

డిచ్‌పల్లి: ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో పేదల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో గడప గడపకు చేరేలా బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మీనారాయణ సూచించారు. శనివారం డిచ్‌పల్లి మండల బీజేపీ అధ్యక్షుడు వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ శ్యామ్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, ఉపాధ్యక్షుడు నగేష్, చౌకి లక్ష్మణ్, కుమ్మరి విఠల్, రాజశేఖర్, పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

లోక కల్యాణం కోసమే శ్రీనివాసుని కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: లోక కల్యాణం కోసం శ్రీనివాసుని కల్యాణం నిర్వహించడం సంతోషంగా ఉందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. శనివారం నగరంలోని సూర్యనారాయణ కార్యాలయంలో శ్రీనివాసుని కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలంతా సంతోషంగా ఉండి ఎల్లప్పుడూ దైవ మార్గంలోనే పయనించాలని సూచించారు. సనాతన హిందూ ధర్మ రక్షణ కోసం తానెప్పుడు ముందుంటానని తెలిపారు. ధన్‌పాల్ సూర్యనారాయణ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బీజేపీ నాయకులు, అభిమానులు,పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సూర్యనారాయణ కుటుంబ సభ్యులు మణిమాల, ఉదయ్‌కుమార్, ప్రణయ్ కుమార్, వినయ్ కుమార్, కార్పొరేటర్లు పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, పంచరెడ్డి లావణ్య లింగం, నాగోల్ల లక్ష్మీనారాయణ, స్రవంతిరెడ్డి పాల్గొన్నారు

ఇళ్లు ఇవ్వలేని ఎమ్మెల్యే రాజీనామా చేయాలి

- మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి
- న్యాల్‌కల్‌లో 'డబుల్' ఇళ్ల పరిశీలనను అడ్డుకున్న పోలీసులు



ఇళ్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): 2014, 2018 ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వలేని, చేతగాని ఎమ్మెల్యే వెంటనే రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం న్యాల్‌కల్‌లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల పనులను కాంగ్రెస్ బృందం పరిశీలించింది. వారు మాట్లాడుతూ.. 2015లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారని, 8 ఏళ్లు గడుస్తున్నా.. పిల్లర్ల వద్దే పనులు ఉన్నాయన్నారు. 8 ఏళ్లల్లో కేసీఆర్ ఫాంహౌజ్, సెక్రటేరియట్, ప్రగతిభవన్, స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఫాంహౌజ్, పూర్తయ్యాయని విమర్శించారు.

చిత్తశుద్ధి లేదనడానికి ఈ ఇళ్లే నిదర్శనం

ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదనడానికి ఈ ఇళ్లే నిదర్శనమన్నారు. సీఎం కుమార్తె కల్వకుంట్ల కవిత స్థానిక ఎమ్మెల్యేతో కలిసి భూమిపూజ చేసిన ఇళ్లకే అతీగతీ లేకుండా పోయిందని ఆరోపించారు. న్యాల్‌కల్‌లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలించేందుకు వస్తున్న కాంగ్రెస్ నాయకులను పోలీసులు అంబేడ్కర్ చౌరస్తా సమీపంలో అడ్డుకున్నారు. కేవలం పరిశీలించి నిరసన తెలుపుతామని సీఐతో చెప్పడంతో ముందుకు పోనిచ్చారు. నాయకులు ఉన్నంతసేపు పోలీసులు అక్కడే ఉన్నారు. నేతలు ముప్ప గంగారెడ్డి, శేఖర్ గౌడ్, భాస్కర్‌రెడ్డి, ఎల్లయ్య, బున్నె రవి పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండగ



బోనాలు తీస్తున్న గుండారం గ్రామ ప్రజలు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గుండారంలో శనివారం ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు నిర్వహించారు. మూడు రోజులుగా గ్రామ శివారులో పెద్దమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా చేశారు. శనివారం కులస్తులు బోనాలు తీసి పెద్దమ్మ తల్లికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎంపీటీసీ అంకాల గంగాధర్, కులపెద్దలు పాల్గొన్నారు.

వీర సావర్కర్‌కు ఘన నివాళులు



నివాళులర్పిస్తున్న నాయకులు

నిజామాబాద్‌నాగారం: శబ్ద తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని సరస్వతినగర్ కార్యాలయంలో 140వ వీర సావర్కర్ జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి విశ్రాంత ఆచార్యులు సేర్ల దయానంద్ పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం, ధర్మం కోసం ప్రాణత్యాగం చేసిన వీరుడు సావర్కర్ అని కొనియాడారు. సావర్కర్ ఒక రాజకీయ నాయకుడిగా, రచయితగా, హిందుత్వ రాజకీయ సిద్ధాంత కర్తగా గుర్తింపు పొందారని అన్నారు. 1903లో విప్లవ సంస్థ అభినవ్ భారత్ సొసైటీని ప్రారంభించారని, ఆ విప్లవ సంస్థ ముఖ్య లక్ష్యం బ్రిటిష్ ప్రభుత్వాన్ని గద్దె దించడం, హిందువుల ఆత్మగౌరవాన్ని పునరుద్ధరించడం, భారతదేశానికి విప్లవం ద్వారానే స్వాతంత్య్రం వస్తుందని పుస్తకాలు రాశారు. గురువారెడ్డి, ప్రకాష్‌గౌడ్, వితం దయానంద్, తాటి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

మెడికవర్ ఆధ్వర్యంలో వరల్డ్ ఎమర్జెన్సీ డే



అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ చందర్

నిజామాబాద్ సిటీ: వరల్డ్ ఎమర్జెన్సీ మెడిసిన్ డే సందర్భంగా శనివారం స్థానిక మున్సిపల్ చౌరస్తాలో మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో అత్యవసర సమయంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ మాట్లాడుతూ.. భద్రత అనేది ప్రతి వ్యక్తితో మొదలయ్యే సమిష్టి బాధ్యతని, ఇటీవల రోడ్డు మీద వెళ్తూ, ఆడుకుంటూ, డాన్స్ చేస్తూ చనిపోవడం అనేక వార్తల్లో చూస్తున్నామని, అటువంటి అత్యవసర సమయాల్లో వారిని రక్షించేందుకు ఏ విధంగా స్పందించాలో ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. అత్యవసర ప్రథమ చికిత్స, సీపీఆర్ వంటివి నేర్చుకోవడానికి వ్యక్తులను ప్రోత్సహించడం, అవగాహనా కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రజలకు ఇటువంటి వాటిపై అవగాహన కలిగించే కార్యక్రమాలు నిర్వహించిన మెడికవర్ ఆస్పత్రిని అభినందించారు. ఎమర్జెన్సీ విభాగం హెడ్ డాక్టర్ ఫణి కష్ణ మాట్లాడుతూ.. ఆకస్మిక గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినప్పుడు మొదటి గంటలో జరిగే చికిత్స గోల్డెన్ అవర్.. ఆ సమయంలో ఎంత త్వరగా పేషెంట్‌ను ఆస్పత్రికి తరలిస్తే బ్రతికే అవకాశం ఎక్కువగా ఉంటుదన్నారు.

'కొనుగోళ్లు ఎప్పుడు పూర్తి చేస్తారు'

- ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య



ఖలీల్‌వాడి: ధాన్యం కొనుగోళ్లు ఎప్పుడు పూర్తి చేస్తారని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం నగరంలోని కోటగల్లీ నీలం రామచంద్రయ్య భవన్‌లో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఖరీఫ్ సీజన్ ముందే ప్రారంభిస్తాం.. జూన్ 15 వరకు నాట్లు పూర్తి చేయాలని మొన్న సీఎం కేసీఆర్ జిల్లాల కలెక్టర్ల సమావేశంలో మాట్లాడం సరికాదన్నారు. కొనుగోలులో తేమ, తరుగు పేరిట క్వింటాలుకు 3 నుంచి 4 కిలోల కడ్తా తీస్తున్నారన్నారు. కొనుగోళ్ల ఆలస్యమై ఆందోళన చెందుతున్న రైతులకు ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోళ్లు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు ఆకుల పాపయ్య, జిల్లా గౌరవ అధ్యక్షుడు నాయక్వాడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఖలీల్‌వాడి: అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మల్యాల గోవర్ధన్ పేర్కొన్నారు. నగరంలో నిర్వహిస్తున్న ఇళ్ల స్థలాల పోరాటం మూడవ రోజు విజయవంతంగా కొనసాగింది. గోవర్ధన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించి వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

వానరానికి అంత్యక్రియలు

సుభాష్‌నగర్: నగరంలోని పోచమ్మగల్లిలో శనివారం వానరం(కోతి) చనిపోవడంతో హిందూ ఐక్యవేదిక కన్వీనర్ ధాత్రిక రమేష్ ఆధ్వర్యంలో సారంగాపూర్‌లోని గోశాల వద్ద అంత్యక్రియలు నిర్వహించారు. బీజేపీ ఐటీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, హనుమాన్ గురుస్వామి, దేశాయ్ గంగాధర్, ఎడ్ల రాము, సాయి, హరీష్ పాల్గొన్నారు.

రాజగోపుర నిర్మాణానికి కృషి

సిరికొండ: జిల్లాలో సుప్రసిద్ధ శైవ క్షేత్రమైన సిరికొండ లొంక రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద త్రితల రాజగోపుర నిర్మాణానికి కృషి చేస్తానని ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. త్రితల రాజగోపురం గురించి ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శనివారం హైద్రాబాద్‌లో కలిసి నిధుల గురించి చర్చించారు. పుష్కరిణికి వెళ్లే దారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. నిధుల గురించి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు అవదూత గంగాధర్, కోల భూపతిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవారత్న బిరుదు ప్రదానం

నిజామాబాద్ సిటీ: మాజీ సీఎం ఎన్టీ రామారావు శతజయంతి ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని తెలుగు వెలుగు సమాఖ్య కార్యదర్శి చంద్రశేఖర్‌కు సమాజ సేవా రత్న బిరుదును ప్రదానం చేశారు. శనివారం స్థానిక దేవి థియేటర్‌లో ఎన్టీఆర్ అభిమాని, మెగాస్టార్ చిరంజీవి జిల్లా అధ్యక్షుడు కంటిపూడి విజయకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి బీపీ చందనరావు అధ్యక్షత వహించగా, దేవి థియేటర్ మేనేజర్ నాగేశ్వరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. డాక్టర్ అశోక్, గణపతి శర్మ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

సిరికొండ: ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కేసులు నమోదు చేస్తామని ఏవో వెంకటేష్, ఎస్సై నర్సింలు హెచ్చరించారు. మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాల్లో వారు తనిఖీలు చేశారు. దుకాణాల్లో విత్తనాలు, ఎరువుల స్టాకు వివరాలను, లైసెన్సులను ఏవో తనిఖీ చేశారు.

రెగ్యులర్ చేయాలి

నిజామాబాద్‌అర్బన్: యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం సారంగాపూర్ బీఈడీ కళాశాలలో ఆందోళన చేశారు. రెగ్యులర్ చేసే వరకు ఆందోళన చేస్తామన్నారు. కాంట్రాక్టు అధ్యాపకులు కరుణాకర్, శ్రీనివాస్, శ్రీకాంత్, రవీందర్, హరిత పాల్గొన్నారు.

ఎస్సీ స్టడీ సర్కిల్ అర్హత పరీక్ష ఫలితాల విడుదల

నిజామాబాద్‌అర్బన్: ఎస్సీ స్టడీ సర్కిల్ అర్హత పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిణి శశికళ తెలిపారు. అర్హత పరీక్షలో ఎంపికైన వారు ఈనెల 29, 30, 31 తేదీల్లో అన్ని సర్టిఫికెట్లతో ఎస్సీ స్టడీ సర్కిల్‌లో సంప్రదించలన్నారు. ఫలితాలను www. tsstudycircle. co. in చూసుకోవచ్చునన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,200	వెండి (కిలో)	74,800
22 క్యారెట్స్	57,350		– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	క్యాప్సికం	50	70
బెండకాయ	20	40	గాజరుగడ్డ	35	50
జీరకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
దొండకాయ	10	20	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	80	100	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	35	50	గోబిగడ్డ	10	20
వంకాయ	30	50	గోబిపువ్వు	25	50
పాలకూర	40	60	బీట్‌రూట్	25	50
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	40	60	చిక్కుడుకాయ	40	60
పుదీనా	30	50			– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 మేమ్ ఫేమస్ 10.30, 01.25
2018(తెలుగు) - 4.20, 10.20
బిచ్చగాడు-2 - 07.25

స్క్రీన్-2 2018(తెలుగు) -01.30,07.30
ది కేరళ స్టోరీ (తెలుగు)
మేమ్ ఫేమస్ 10.30

స్క్రీన్-3 2018(తెలుగు) 10.30
కేరళ స్టోరీ(తెలుగు)-01.35
మేమ్ ఫేమస్ 04.30, 07.20
ఫాస్ట్ ఎక్స్ (తెలుగు- 3డీ) 10.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 ఫాస్ట్ ఎక్స్ (ఇంగ్లీష్- 3డీ) 10.30,7.10
2018(తెలుగు) 01.00,10.05
ఫాస్ట్ ఎక్స్ (తెలుగు- 3డీ) 04.10

స్క్రీన్-2 ది లిటిల్ మెర్మైడ్ (ఇంగ్లీష్-3డీ)- 10.25, 07.35
ది కేరళ స్టోరీ (తెలుగు) 01.20-బిచ్చగాడు2 4.20
ఫాస్ట్ ఎక్స్ (తెలుగు- 3డీ) 10.30

స్క్రీన్-3 జేత్ర 11.05
మళ్లీ పెళ్లి 01.40,07.40
మేమ్ ఫేమస్ 04.30,10.30

స్క్రీన్-4 ది కేరళ స్టోరీ (తెలుగు) 10.35,
మెంటో(తెలుగు) 01.35,10.00
గ్రే ది స్పై హూ(తెలుగు) 04.10
2018(తెలుగు) 06.50

దేవి	బిచ్చగాడు2
నటరాజ్	మళ్లీ పెళ్లి
లలితామహల్	మేమ్ ఫేమస్
విజయ్	2018(తెలుగు)

క్లుప్తంగా

మొక్కలు ఎండిపోకుండా చూడాలి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజూ నీరు పట్టాలని ఎంపీడీవో లింగం సూచించారు. శనివారం కంజర్, కులాస్‌పూర్, చిన్నాపూర్‌లో నర్సరీలను ఆయన తనిఖీ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ఎండ వేడిమికి మొక్కలు చనిపోయే అవకాశముందని తెలిపారు. ప్రతిరోజూ నీరు పట్టాలని, ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు పెంచాలని పేర్కొన్నారు. అలాగే కులాస్‌పూర్ జీపీ కంపోస్ట్ షెడ్‌లో తడి, పొడి చెత్త నుంచి ఎరువుల తయారీని పరిశీలించారు.

యోగా దైనందిన జీవితానికి ఎంతో ఉపయోగం

నిజామాబాద్ సిటీ: దైనందిన జీవితంలో యోగ, ధ్యానం చక్కగా ఉపయోగపడతాయని నిజామాబాద్ ఏసీపీ కిరణ్ కుమార్ అన్నారు. యోగా మహోత్సవం రెండో రోజు కార్యక్రమంలో భాగంగా ఏసీపీ మాట్లాడుతూ.. నిత్యం యోగ ధ్యానం చేయటం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. తాను కొద్ది సంవత్సరాలుగా యోగ చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు నిత్యము యోగాసనాలు వేస్తూ తమ ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. హార్ట్‌ఫుల్ సిస్టర్స్ నిహారిక, సునీత, పద్మావతి, వైద్యుడు జలగం తిరుపతి రావు పాల్గొన్నారు.

రైతులకు సాగునీరు అందించింది నెహ్రూనే



ఖలీల్‌వాడి: నగరంలోని నెహ్రూ పార్క్‌లో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి నిర్వహించారు. నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ..దేశంలో నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో ప్రాజెక్టులు ప్రారంభించారని తెలిపారు. డీసీసీ డెలిగేట్ లవంగ ప్రమోద్, హా కీ శ్రీనివాస్, సాగర్, సోహెబ్ పాల్గొన్నారు.

ధాన్యం డబ్బులను త్వరగా చెల్లించాలి

సిరికొండ: రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి డబ్బులను రైతులకు త్వరగా చెల్లించాలని బీజేపీ మండలాధ్యక్షుడు అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి నెల రోజులు గడుస్తున్నా డబ్బులు అందడం లేదని, తక్షణమే డబ్బులను విడుదల చేయాలని బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయంలో ఆర్ఐ నాగన్నకు శనివారం వినతిపత్రం అందజేశారు. మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బొర్రన్న, రామస్వామి, శంకర్, రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌కు శుభాకాంక్షల వెల్లువ

తెయూ(డిచ్‌పల్లి) : తెలంగాణ యూనివర్సిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ కనకయ్యను శనివారం పలువురు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెయూ పరిధిలోని ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు, తెయూ కాంట్రాక్ట్ అధ్యాపకులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ప్రొఫెసర్ కనకయ్యను శాలువాతో ఘనంగా సత్కరించారు.

క్రీడా దుస్తుల పంపిణీ

జక్రాన్‌పల్లి: కలిగోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.10 వేల విలువైన క్రీడా దుస్తులను శనివారం పల్లపు రమేష్ డొనేట్ చేశారు. దుస్తులను సర్పంచ్ చేతన విజయారెడ్డి, ఎంపీటీసీ జయగిరిధర్ గౌడ్, తదితరుల చేతుల మీదుగా అందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు యాదగిరి, భూపతి, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

వైద్యుడిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి

ఖలీల్‌వాడి: నగరంలోని మనోరమ ఆస్పత్రి యజమాని చంద్రశేఖర్ వేధింపుల వల్లే ఆస్పత్రిలో పనిచేస్తున్న గౌతమి అనే నర్సు శనివారం ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నగర కార్యదర్శి సుధాకర్ ఆరోపించారు. గౌతమి చనిపోయే ముందు ఆసుపత్రి సిబ్బందికి, బంధువులకు డాక్టర్ వేధింపులపై ఫోన్ చేసి చెప్పిందన్నారు.

వీవోఏల నిరసన

సిరికొండ: సమ్మెలో భాగంగా శనివారం వీవోఏలు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం వీవోఏలు చేపట్టిన సమ్మె శనివారానికి 34వ రోజుకు చేరింది. మూన్‌సింగ్, లలిత, వర్ణ పాల్గొన్నారు.